## ఆంధ్రప్రదేశ్ లో కలిసిన పంచాయతీలను తెలంగాణలో విలీనంచేయండి

కేంద్ర మంత్రి అమిత్ షాను కోరిన మంత్రి తుమ్మల

2




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం | 30 | జూన్ | 2025 | పేజీలు : 2





# పైరవీకారులపై సర్జికల్ స్ట్రైక్

**కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 29, (ప్రజాజ్యోతి) :**

పాకిస్తాన్ సైనిక, ఉగ్రవాదుల ఆగడాలను అరికట్టేందుకు కేవలం వారి స్థావరాలపైనే గురిపెట్టి కచ్చితత్వంతో చేసిన భారత సైనిక దాడి "సర్జికల్ స్ట్రైక్" గుర్తుంది కదా.. ఇప్పుడు అలాంటి నిర్ణీత లక్ష్యంతోనే సింగరేణి కూడా సంస్థను భ్రష్టు పట్టిస్తున్న పైరవి కారుల విషయంలోముందుకు సాగుతోంది. సింగరేణి కాలరీస్‌లో గత కొంతకాలంగా బయిటి వ్యక్తుల ప్రమేయంతో పెచ్చరిల్లిన పాలనాపరమైన అవినీతిని అరికట్టే ప్రయత్నంలో భాగంగా.. సంస్థ యాజమాన్యం సహకారంతో , అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) పెద్ద ఎత్తున దాడులకు తేగాబడుతోంది. ఈ క్రమంలో గత కొంతకాలంగా మెడికల్ బోర్డు, బదిలీలు వంటి అంశాల్లో కొందరు ముఠాగా ఏర్పడి ప్రభావం చూపుతున్నారని సిఎండి బృందం గ్రహించింది. దీంతో దిన్ని ఎలాగైనా చేదించాలని ఉన్నతాధికారులు గత కొంత కాలంగా సమయానుసారం శ్రమిస్తున్నారు. మిగతా2లో



ఓ ఉద్యోగి ఇంట్లో సోదాలు నిర్వహిస్తున్న ఏసీబీ అధికారులు





- సింగరేణిలో పైరవీలకు చెక్ పెట్టేందుకు కసరత్తులు
- యాజమాన్యం సహకారంతో ఏసీబీ వరుస దాడులు
- గిరి గీసి, గురిపెట్టి మరి పట్టుకుంటున్న వైనం
- సర్జికల్ స్ట్రైక్ ను తలపిస్తున్న ఏసీబీ సోదాలు..

## వర్షాకాలం.. వ్యాధులతో జాగ్రత్త

### అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్యులు

**భద్రాచలం , జూన్ 29 (ప్రజాజ్యోతి):** వర్షాకాలం మొదలైంది. కొత్త నీటితోపాటు వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంది. ఆరోగ్య సమస్యలూ పెరుగుతాయి. తాగునీటి కలుషితంతో జ్వరం, దగ్గు, జలుబు, ఒంటి నొప్పులు, తలనొప్పి వంటి సమస్యలు తలెత్తుతాయి. ప్రధానంగా వర్షం నీటి నిలువతో దోమలు వృద్ధి చెందుతాయి. ఇవి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, డయేరియా, చికున్గునా, స్వైన్ ఫ్లూకు సంబందించిన వైరస్లు, బ్యాక్టీరియాల వ్యాప్తికి తోడ్పడడంతో జ్వరాలు విజృంభించే అవకాశాలు ఉన్నాయి. సీజనల్ వ్యాధులు, జ్వరాలపై అవగాహన అవసరమని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. మిగతా2లో



### క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ శిబిరాల నిర్వహణ

# అభినందనీయం

## –కలెక్టర్ జితేష్ వి పాటిల్



**భద్రాచలం, జూన్ 29(ప్రజాజ్యోతి ):** భద్రాచలం డివిజన్ లో పుట్టుకతో వచ్చే రక్తహీనత, సికిల్ సెల్ ఎనీమియా, తలసేమియా వ్యాధిని పూర్తిస్థాయిలో పరీక్షలు చేసి రక్తదాన శిబిరాలు నిర్వహించి వ్యాధుల నిర్మూలనకు ప్రణాళికలు చేపడతామని, క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ శిబిరాలు ఇండియన్ రెడ్ క్రాస్, మారుతి నర్సింగ్ కళాశాల, లయన్స్ క్లబ్, లయన్స్ క్లబ్ జటావు, మిగతా2లో

# పైరవీకారులపై సర్జికల్ స్ట్రైక్

(మొదటిపేజీ తరువాయి)

సంస్థలో ఆంతర్యంగా వేర్లువేసుకున్న ఈ ముఠాలను అంతమొందించేందుకు అధికారులు ఏసీబీ కి సహకరిస్తూ కేవలం వారిపైన నిర్ణిత ప్రణాళికతో సంయుక్తంగా ముందుకు సాగడంతో ఈ చర్యలు పైరవికరులపై ఓ "సర్జికల్ స్ట్రైక్"లా మారాయి.

ఎసిబి, సిఐడి, పోలీస్ అధికారులతో..

పైరవికారుల ప్రభావంతో సంస్థలో ఉద్యోగులు విలాసవంతమైన ఆర్థిక వేటుకు గురవుతున్నారు. సంస్థ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెడికల్ బోర్డు వ్యవహారంలో కొందరు వ్యక్తుల ద్వారా అవకతవకులు జరిగాయని యాజమాన్యం బలంగా విశ్వసిస్తోంది. దాంతోపాటు డిప్యూటేషన్, బదిలీలు, ఉద్యోగ నియామకాలు అంటూ కొందరు ముఠాగా ఏర్పడి దీనిపైన పబ్బం గడుస్తున్నట్టు తెలుస్తోంది. దీంతో సింగరేణి ఉద్యోగులు విలాస వంతమైన ఆర్థిక వేటకు గురవుతున్నారు. దీనినీ ఎలాగైనా అరికట్టేందుకు గత రెండేళ్లుగా ప్రస్తుత సంస్థ సీఎండి బలరాం అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. చివరిగా సమాచారం ఇచ్చిన వ్యక్తులకు నజరానా ఇచ్చేందుకు కూడ సిద్ధమయ్యారు. అయినా ఈ అవినీతి అంశంపై పురోగతి లేకా పోయింది. దీంతో దీన్ని ఎలాగైనా ఛేదించాలని పోలీస్, ఏసీబీ, సిఐడి శాఖ అధికారుల సహాయాన్ని తీసుకుంటూ ముందుకు సాగుతున్నారు. సింగరేణి యాజమాన్యం ఇచ్చిన సమాచారం, ఫిర్యాదుల నేపథ్యంలో తాజాగా ఏసీబీ అధికారులు పలుచోట్ల సోదాలు నిర్వహించారు. మూడు చోట్ల జరిగిన దాడుల్లో.. ముగ్గురిని అదుపులో తీసుకోవడమే కాకుండా కీలక పత్రాలు, డిజిటల్ ఆధారాలు స్వాధీనం చేసుకున్నారు. మరి కొంతమంది ఉద్యోగులపై విచారణ కొనసాగుతోందని, అవసరమైతే అరెస్టులకు కూడా వెనుకాడబోమని ఏసీబీ వర్గాల నుంచి విశ్వసనీయమైన సమాచారం. ఈ నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సింగరేణి సంస్థలో అవినీతి నిర్మూలనకు ఏసీబీ, యాజమాన్యం కలిసి ఘట్టంగా అడుగులు వేస్తున్నట్టు స్పష్టమవుతోంది. సమగ్ర విచారణ అనంతరం మరిన్ని ముడులు విడదీయబోతున్నట్టు సమాచారం.

ముఠాను బద్దలు కొట్టే ఆపరేషన్..

ఈ ఆరోపణల నేపథ్యంలో, సింగరేణి యాజమాన్యం అత్యంత కీలక నిర్ణయం తీసుకొని ఏసీబీకి పూర్తిగా సహకరించింది. ఫలితంగా, గత రెండు నెలలుగా పలువురిపై ఏసీబీ విస్తృత దర్యాప్తు చేపట్టింది. వారి నుండి సీబీఐ ఫార్మాట్‌లో ఆస్తుల వివరాలు, డిజిటల్ ఆధారాలు, ఫోన్ రికార్డులు సేకరించినట్టు సమాచారం. వీరితో సంభంధం ఉన్న కొంతమంది అనుమానితుల బ్యాంక్ లావాదేవీలు అనుమానాస్పదంగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. పలు బోగస్ మెడికల్ సర్టిఫికెట్లు తయారు చేసిన కాగితాలు కూడా పసిగట్టినట్టు.. పైరవికరులకి, ప్రభావవంతుల మధ్య జరిగిన కాల్ రికార్డులు, వాట్సాప్ చాట్స్ కీలక ఆధారాలుగా సేకరించినట్లు తెలుస్తోంది. సంగతేమైనా సంస్థలో నియమిత నైతిక విలువలు కాపాడేందుకు ఈ దాడులు ఒక కాగితంలా మారనున్నాయంటూ అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ చర్యలు సింగరేణి సంస్థ పరిపాలనలో ఒక మలుపు తెచ్చే అవకాశము ఉంది. "ఇది కేవలం ప్రారంభం మాత్రమే. పైరవికారుల ఆగడాలకు అడ్డుకట్ట వేసే నిర్ణాయక దశలో ఉన్నాం," అని ఒక ఉన్నత అధికారి ప్రజజ్యోతితో వెల్లడించారు. దీంతో సంస్థలో విధిగా పనిచేస్తున్న ఉద్యోగులకు ఇది ఊరట కలిగించే పరిణామంగా నిలుస్తోంది. దీంతో ఇక పై కొందరి వ్యక్తిగత లాబీలకు తావు లేకుండా వ్యవస్థను పటిష్టంగా నిర్మించేందుకు యాజమాన్యం కట్టుబడి ఉందని తెలుస్తోంది. ఇప్పుడు ఏసీబీ చర్యలతో సంస్థలో వేర్లు పాతుకుపోయిన ముఠాలకు చెక్ పడేలా కనిపిస్తోంది. ఇలాంటి వ్యవహారము ఇంకెవరైనా చేసేందుకు కూడా వెన్నులో వెనుక పుట్టేలా ఈ చర్యలు ఉన్నాయి.

### క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ శిబిరాల నిర్వహణ

# అభినందనీయం

(మొదటిపేజీ తరువాయి)



వికాసతరంగిణి ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పుష్పగిరి కంటి ఆసుపత్రి నిర్వాహకులు ఏజెన్సీ ప్రాంతంలోకి వెళ్లి నిర్వహించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఆదివారం ఆయా సంస్థల ఆధ్వర్యంలో భద్రాచలం లో నిర్వహించిన క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ, చికిత్స, ఉచిత నేత్ర శస్త్రచికిత్సా శిబిరాలను ఆయన ఎమ్మెల్యే వెంకట్రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో కంటిచూపు తక్కువతో చాలా మంది బాధపడుతున్నారని, అలాగే గర్భకోశ వ్యాధులు, రొమ్ముల్లో గడ్డలతో మహిళలు బాధపడుతున్నారని, పేదప్రజలు, ఆదివాసీ గిరిజనుల ఆరోగ్యం సంరక్షించేందుకు ఈ సంస్థలు ముందుకు రావడం ఎంతో గొప్ప విషయమన్నారు. నిర్ధారణ శిబిరాలు విజయవంతంగా నిర్వహించి ప్రజల ప్రాణాలను కాపాడాలని చేస్తున్న కృషి మరువలేనిదన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కోఆర్డినేటర్ ఎస్.ఎల్.కాంతారావు మాట్లాడుతూ 210 గ్రామాల్లో ఇంటింటికి ప్రచారం నిర్వహించి సర్వే చేశామని, శిబిరంలో 650 మంది కంటిచూపు పరీక్షించి 326 మందికి కేటరాక్ట్ ఆపరేషన్ల కోసం ఎంపిక చేసినట్లు తెలిపారు. అదేవిధంగా 17 మంది పురుషుల్లో క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి 16 మందికి మెమోగ్రఫీ పరీక్షలు చేసి బ్రెస్టు క్యాన్సర్ నిర్ధారణ కోసం పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దామోదరరావు, ఎంవీఐ వెంకటపుల్లయ్య, జగదీష్, వైద్యులు సుబ్బరాజు, జయభారతి, చారుగుళ్ల శ్రీనివాస్, రామారావు, మధుమోహన్ రెడ్డి , కమలా రాజశేఖర్, నక్కా వెంకన్న, ప్రజ్ఞలతో పాటు సంస్థల బాధ్యులు తిప్పన సిద్ధులు, జీఎస్ శంకర్రావు, అబ్రహం, కామేశ్వరరావు, భోగాల శ్రీనివాసరెడ్డి, బి.వెంకటరెడ్డి, ఆది, మారుతి నర్సింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# వర్షాకాలం.. వ్యాధులతో జాగ్రత్త

చికున్ గున్యా///
చికున్ గున్యా వైరస్ కూడా దోమల ద్వారా వ్యాప్తి చెందుతుంది. ఇది ప్రాణాతంకంకాని వైరల్ వ్యాధి అని వైద్యులు చెబుతున్నారు. చికున్ గున్యా వచ్చిన వారిలో తలనొప్పి, కండరాల నొప్పి, కీళ్ల నొప్పులు అధికంగా ఉంటాయి.

మలేరియా///
ఈ కాలంలో మలేరియా వ్యాప్తి కూడా ఎక్కువే. మలేరియా జ్వరానికి కారణమయ్యే ప్లాస్మోడియం పరాన్నజీవి ఆడ అనాఫిలస్ దోమ ద్వారా వ్యాపిస్తుంది. చల్లని వాతావరణంతో ఫ్లూ వ్యాధి కూడా ఇబ్బంది పెడుతుంది. పిల్లలు, వృద్ధులు, గర్భిణులు, దీర్ఘకాలిక రోగాలతో బాధపడేవారిపై ఇది వెంటనే దాడిచేస్తుంది. ముక్కు కారడం, జలుబు, దగ్గు, ఆయాసం ప్రధాన లక్షణాలు.

టైఫాయిడ్///

టైఫాయిడ్ అనేది కలుషిత ఆహారం, నీరు ద్వారా వ్యాపించే బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్, నిరంతర జ్వరం, బహీనత, కడుపునొప్పి, తలనొప్పి, ఆకలి లేకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.


డెంగ్యూ///

వెంగ్యూ జ్వరం వైరస్ దోమల ద్వారా వ్యాపిస్తుంది. నిలకడగా ఉన్న నీటిలో ఇవి సంతానోత్పత్తి చేస్తాయి. పాత డ్రమ్ములు, పూల కుండీలు, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, పగిలిన నీటి తొట్టెల్లో ఈ దోమలు ఎక్కువగా ఉంటాయి. ఈ దోమలు కుట్టిన 7 నుంచి 8 రోజుల్లో హఠాత్తుగా జ్వరం రావడం, కళ్లు కదలించలేని పరిస్థితి ఉంటుంది. ఎముకలు, కండరాల్లో భరించలేని నొప్పి, శరీరంపై దద్దుర్లు, వాంతులు విరేచనాలు వంటి లక్షణాలు కనిపిస్తాయి. కొందరిలో ప్లేట్ లెట్స్ తగ్గి షాక్ సింద్రోమ్కు దారి తీస్తుంది.

ఇన్ ఫ్లూయి%శీ%జా (ఫ్లూ)///
ఇన్ ఫ్లూయి%శీ%జా అనేది శ్వాసకోశ వ్యవస్తను ప్రభావితం చేసే వైరల్ ఇన్ఫెక్షన్. వర్షాకాలంలో ఇది ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉన్నాయని డాక్టర్లు చెబుతున్నారు. తేమతో కూడిన పరిస్థితుల కారణంగా ఇది సులభంగా వ్యాపిస్తుంది.

జాగ్రత్తలు తీసుకోవాలి:డాక్టర్ కృష్ణప్రసాద్ (కేపీ ), ప్రముఖ వైద్యులు ////

వర్షాకాలం వ్యాధులను కూడా మోసుకొస్తుంది. ఇందులో దోమల ద్వారా మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా వంటివి వ్యాపిస్తాయి. వీటి బారిన పడకుండా ఉండాలంటే ముందుగా ఇంటితోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ముఖ్యంగా మురుగు నీరు, వర్షపు నీరు నిలువ ఉండకుండా జాగ్రత్త పడాలి. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు చెప్పే జాగ్రత్తలను పాటించాలి. వారంలో ఒకరోజు డ్రైడే పాటించాలి. దోమ తెరలు, లిక్విడ్లు వాడాలి. తినే ఆహారం తాగే నీరు కలుషితం కాకుండా జాగ్రత్తపడాలి. పరిశుభ్రమైన నీరు, వేడిగా ఉన్న ఆహారం తీసుకోవాలి. వ్యక్తిగత శుభ్రతను పాటించాలి ముఖ్యంగా చిన్నపిల్లలు ఆరోగ్యసూత్రాలు పాటించేలా వారికి వివరించాలి.



## గ్రామాలలో బోనాల సందడి



అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకుంటున్న మహిళలు

అశ్వారావుపేట, జూన్ 29, ప్రజాజ్యోతి : మండలంలో పలు గ్రామాలలో బోనాలను ఆడపడుచులు అమ్మావారికి సమర్పించి చల్లంగా చూడమని వేడుకున్నారు. డప్పువాయిద్యాలతో, ముత్యాలమ్మ తల్లిని ఘనంగా ఆహ్వానించారు. గ్రామం మధ్యలో నున్న బొడ్రయికి ఆషాడమాసం మొక్కులు మండలంలోని గుర్రాలచెరువు గ్రామంలో స్వయంభువుగా వెలసిన కనకదుర్గమ్మ అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసిన భక్తులు భక్తి, శ్రద్ధలతో అమ్మవారికి బోనాలు చెల్లించి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రతి సంవత్సరం ఆషాడమాసంలో గ్రామాదేవతలకు మొక్కులు చెల్లిం చటం వల్ల వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండుతాయని గ్రామస్తుల నమ్మకం. గ్రామాలలో బోనాలు చెల్లించటంతో పండుగ వాతవరణం నెలకొంది. భారీగా తరలివచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.

## కాంగ్రెస్ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే



**అన్నపురెడ్డిపల్లి,జూన్ 29, ప్రజా జ్యోతి**

అన్నపురెడ్డిపల్లి గ్రామంలో బైక్ ప్రమాదంలో గాయపడిన కాంగ్రెస్ యువ నాయకుడు పరంకుశం రాజా ను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదివారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు పర్స వెంకట్, భూక్య చెన్నారావు, రాజు, స్థానిక ఎస్సై, గ్రామస్తులు పాల్గొన్నారు. ప్రజలు ఎమ్మెల్యే స్పందనపై సంతృప్తి వ్యక్తం చేశారు.

## ఆంధ్రప్రదేశ్ లో కలిసిన పంచాయతీలను తెలంగాణలో విలీనంచేయండి

కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 29, ప్రజా జ్యోతి
నిజామాబాద్ లో కేంద్రమంత్రి అమిత్ షా చేతుల మీదుగా పసుపు బోర్డు కార్యాలయం ఆదివారం ప్రారంభమయింది. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల కేంద్రమంత్రి అమిత్ షాకు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి గురించి, మరి కొన్ని సమస్యలను పరిష్కరించాలని లేక ద్వారా కోరారు ఈ సందర్భంగా మంత్రి తుమ్మల్మాట్లాడుతూ.. నిజామాబాద్ కి పసుపు బోర్డు ప్రకటించి, దాని కార్యాలయాన్ని కూడా ప్రారంభించినందుకు కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వ తరపున కృతజతలు తెలిపారు. ఏపి పునర్విభజన చట్టం 2014 లో భాగంగా ఆంధ్రప్రదేశ్ లో కలిసిన భద్రాచలం చుట్టుపక్క గ్రామాలైన ఎటపాక, కన్నాయిగూడం, పిచుకలపాడు , పురుషోత్తపట్నం లను తిరిగి తెలంగాణలో విలీనం చేయాలని కేంద్రమంత్రిని లేఖ ద్వారా మంత్రి తుమ్మల కోరారు.
భద్రాచలం పట్టణం తెలంగాణలో కొనసాగుతుండగా, ఎటపాక కన్నాయిగూడెం, పిచుకలపాడు, పురుషోత్తపట్నం అనే గ్రామ పంచాయతీలు %ళి%17 రెవెన్యూ గ్రామాలు%రి% విభజనలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో కలిపారని, వీటి వలన అనేక పరిపాలనా, అభివృద్ధి ఇబ్బందులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా భద్రాచలం పట్టణం , తెలంగాణ ప్రధాన మండలాల మధ్య రవాణా అంతరాయం ఏర్పడుతుందని, భద్రాచలంలోని విద్యాసంస్థల్లో చదివే గిరిజన విద్యార్థులకు రాకపోకల్లో రెండు రాష్ట్రాల చెక్‌పోస్టుల వల్ల గిరిజనులు, వాణిజ్య వాహనాలకు ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. ఎల్‌డబ్ల్యూఈ ప్రభావిత ప్రాంతం కావడం వల్ల లా అండ్ ఆర్డర్ సమస్యలు కూడా ఏర్పడుతున్నాయని, భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానం నిర్వహణకు కూడా ఇబ్బందులు కలుగుతున్నాయని, దేవస్థానం భూములు ఏపీ పరిధిలో ఉన్నాయని అన్నారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు, ఆ గ్రామ పంచాయతీలను తిరిగి తెలంగాణలో కలపడం అత్యవసరమని మంత్రి లేఖలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 ప్రకారం తగిన చట్టపరమైన, పరిపాలనా చర్యలు తీసుకోవాలని కోరారు.

# మావోయిస్టులను అంతం చేస్తామనడం సరికాదు

-అన్ని వర్గాల ప్రజలకు అండగా ఎర్రజెండా
-అంబానీ, అదానీలకు దేశ సంపదను దోచుపెడుతున్న బిజెపి
-బిజెపి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదు
-కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతున్న బిజెపి ప్రభుత్వం




ఇల్లందు, జూన్ 29, ప్రజాజ్యోతి:
2026 మార్చిలోపు దేశం నుంచి మావోయిస్టులను అంతం చేస్తామని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా మాట్లాడడం సరికాదని, అదే సమయంలోపు దేశంలో పేదరికాన్ని నిర్మూలించడం, విద్య, వైద్యాన్ని మెరుగుపరచాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక 24 ఏరియాలోని కమ్యూనిటీ హాల్లో జరిగిన సిపిఐ ఇల్లందు పట్టణ 18వ మహాసభల్లో ఆయన మాట్లాడారు. 100 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ అన్ని వర్గాల ప్రజలకు అండగా ఎర్రజెండా నిలిచిందన్నారు. దేశ సంపదను బిజెపి ప్రభుత్వం అంబానీ, అదానీలకు దోచి పెట్టేందుకు తీవ్రంగా కృషి చేస్తుందని ఆరోపించారు. బిజెపి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం చెందిందని విమర్శించారు. ప్రధానంగా కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించడం ఏమిటని ప్రశ్నించారు. కంగార్ ఆపరేషన్ పేరుతో ఎంతోమందిని హతమార్చడం జరిగిందని ఆరోపించారు. మావోయిస్టులతో తాము చర్చలు జరపమని, చంపుతామనడం బిజెపికే సాధ్యమన్నారు. ముఖ్యంగా దేశంలో రాజ్యాంగ స్వరూపాన్ని మార్చాలని కుట్రలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని, నిత్యవసర సరుకుల ధరలను ప్రతి ఒక్క సామాన్యుడికి అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఎంతోమంది అమరుల త్యాగాలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావడం జరిగిందని, తెలంగాణ రాష్ట్రంలో తాగునీటి సమస్య, విద్య, వైద్యం మరింత మెరుగుపడాలని కోరారు. దేశంలో సిపిఐ పార్టీకి ఎంతో చరిత్ర ఉందని, సిపిఐ పార్టీ ఆవిర్భవించిన తర్వాతనే బ్రిటిష్ విధానాలపై పోరాటం చేయడం జరిగిందన్నారు. దేశంలో రోజురోజుకు పెద్దరికం పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో కమ్యూనిస్టు పార్టీలు ఉన్నాయని, అవి ముక్కలుగా చీలిపోయాయన్నారు. ప్రజా భాగస్వామ్యం లేకుండా విజయాలు సాధించలేమని, ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించాలని సూచించారు. గత బిఆర్ఎస్ పాలనలో అప్రజాస్వామిక హామీలను ప్రకటించడం జరిగిందని, వాటిని అమలు చేయడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని ఆరోపించారు. తమ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో పొత్తు పెట్టుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు స్థానాల్లో నాలుగు స్థానాలను గెలుపొందినట్లు పేర్కొన్నారు. సిపిఐ పార్టీ పోరాటాల ఫలితంగానే చాలావరకు పోడు భూములకు పట్టాలు ఇప్పించడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి తో భూములకు రక్షణ కల్పించడం జరుగుతుందన్నారు. సింగరేణికి పుట్టినిల్లయిన ఇల్లందులో ఉపాధి అవకాశాలు లేక ఎంతో వెనుకబాటు తనానికి గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లందుపై దృష్టి సారించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. గత ప్రభుత్వం ఎంతో అట్టహాసంగా ప్రారంభించిన సీతారామ ప్రాజెక్టు ద్వారా ఇల్లందు నియోజకవర్గానికి సాగు, తాగు మీరు అందించాలని కోరారు. ఇల్లందు ఏరియాలోని జెకె 5 ఓసి వల్ల భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు ఇచ్చిన ప్యాకేజీ మాదిరిగానే జెకె పై ఓ సి పొడిగింపు ప్రాజెక్టును అదేవిధంగా నిర్వాసితులకు ప్యాకేజ్ అందించాలని డిమాండ్ చేశారు. జెకె 5 ఓసి పొడిగింపు ప్రాజెక్టు విషయంలో నిర్వాసితుల పక్షాన పోరాడేనందుకు సిపిఐ, ఏఐటీయుసీ తో పాటు కలిసివచ్చే వారిని కలుపుకొని పోయి పోరాటాలు చేస్తామని, నిర్వాసితులకు అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఇల్లందు ఏరియాలో బొగ్గు బావులు అంతరించిపోవడం జరిగిందని, కాచనపల్లి, గుండాల ప్రాంతాలలో బొగ్గు బావులు వెలుగు తీసి ఇల్లందుకు భవిష్యత్తు తీసుకురావాలని కోరారు. అదేవిధంగా ఇల్లందులో పరిశ్రమలు రావాలని, ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా సిపిఐ పార్టీ భూమి, కార్మిక హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. సిపిఐ శ్రేణులు నిత్యం ప్రజల్లో ఉండాలని, ప్రజల సమస్యలు పరిష్కరించడంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులలో అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ నిరంతరం కృషి చేస్తుందని, అవసరమైతే పాలక ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో సిపిఐ కంట్రోల్ కమిటీ సభ్యుడు మిరియాల రంగయ్య, సిపిఐ ఇల్లందు డివిజన్ కార్యదర్శి కె. సారయ్య, సిపిఐ జిల్లా నాయకులు దేవరకొండ శంకర్, ఏఐటియుసి ఇల్లందు బ్రాంచ్ సెక్రటరీ యండి. నజీర్ అహ్మద్, సిపిఐ సీనియర్ నాయకులు బంధం నాగయ్య, మండల కార్యదర్శి ఉడుత ఐలయ్య, నాయకులు దాసరి రాజారాం, కుమ్మరి రవీందర్, చాట్ల గణపతి, బొప్పిశెట్టి సత్యనారాయణ, ఆకుల రాము, సదానందం, బొల్లి కొమురయ్య, వలి, కమటం చంద్రకళ, వల్లాల రాజమొగిలి, సుందర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిపిఐ పట్టణ కార్యదర్శిగా భాస శ్రీనివాస్



ఇల్లందు, జూన్ 29, ప్రజాజ్యోతి:
సిపిఐ ఇల్లందు పట్టణ కార్యదర్శిగా ఇల్లందు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ భాస శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం స్థానిక 24 ఏరియాలోని కమ్యూనిటీ హాల్లో జరిగిన సిపిఐ 18వ పట్టణ మహాసభ నిర్వహించారు. ఈ మహాసభల్లో పట్టణ కార్యదర్శిగా బాస శ్రీనివాస్ ను ఎన్నుకున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సిపిఐ పట్టణ కార్యదర్శి భాస శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరంతర పోరాటాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ప్రజలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారో వారికి సిపిఐ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.

## ఘనంగా ముత్యాలమ్మ బోనాలు



టేకులపల్లి, జూన్29, ప్రజాజ్యోతి:
మండల పరిధిలోని తొమ్మిదో మేల్ తండాలో ఆదివారం మహిళలు ముత్యాలమ్మ తల్లికి, బొడ్రాయికి అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాలు నిర్వహించారు. డప్పు వాయిద్యాలతో అమ్మవారి ఆలయానికి ప్రదర్శనగా వెళ్లి మొక్కులు సమర్పించారు. గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని గ్రామ దేవతను వేడుకున్నారు. అనంతరం ముత్యాలమ్మ తల్లికి పసుపు,కుంకుమలతో చీరలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టల్స్ లలో డైనింగ్ హాల్స్ సదుపాయం ఏర్పాటు చేయాలి



ఇల్లందు, జూన్ 29, ప్రజాజ్యోతి:
ఇల్లందు పట్టణ పరిధిలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టల్స్ లలో డైనింగ్ హాల్స్ సదుపాయం ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉమ్మగాని హరీష్ డిమాండ్ చేశారు. ఆదివారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో హాస్టల్ లను సందర్శించి వారితో పాటు కలిసి భోజనం చేసి భోజన నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏళ్ళ తరబడి విద్యార్థులు వర్షానికి తడుస్తూ చలికి వణుకుతూ వరండాల్లో చెట్ల కింద భోజనాలు చేసే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా సంక్షేమ హాస్టల్ లలో డైనింగ్ హాల్ సదుపాయాలు ఏర్పాటు చేయాలని విద్యార్థి సంఘంగా పోరాటాలు చేస్తున్నప్పటికీ ప్రతి ప్రభుత్వం విద్యారంగంపై చిన్న చూపు చూస్తూ ఉందే గాని ఇంతవరకు ఈ సమస్యను పరిష్కరించలేదని, నేడు తెలంగాణలో పాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ఇల్లందు పట్టణంలో ఉన్న సంక్షేమ హాస్టల్స్ లో డైనింగ్ హాల్ సదుపాయాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి ఎన్. సాయి, నాయకులు సత్యాన్వేష్, రాజేష్ కుమార్, రుషికేశ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులందరూ హాజరు కావాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 29, ప్రజా జ్యోతి
ఈనెల 30 న సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి . పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు

## మహా న్యూస్ ఛానల్ పై దాడి హేయమైన చర్య

ఇల్లందు, జూన్ 29, ప్రజాజ్యోతి:
హైదరాబాదులోని మహా న్యూస్ ఛానల్ ప్రధాన కార్యాలయం పై బిఆర్ఎస్ నేతలు దాడి చేయడం హేయమైన చర్య అని టిడిపి నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీ, సిపిఎం జిల్లా నాయకులు అబ్దుల్ నబీ, సీనియర్ పాత్రికేయుడు లింగాల వెంకన్న, బొమ్మెర ముత్యం, మాటేటి మధుబాబులు పేర్కొన్నారు. ఆదివారం మహా న్యూస్ ఛానల్ కార్యాలయం పై దాడిని నిరసిస్తూ జర్నలిస్టులు స్థానిక జగదాంబ సెంటర్ నుండి గోవింద్ సెంటర్ మీదుగా కొత్త బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాలపై కథనాలను ప్రసారం చేస్తున్న మహా న్యూస్ ఛానల్ కార్యాలయం పై దాడులు చేయడం సరికాదన్నారు. దాడులు, బెదిరింపులకు పాల్పడితే వాస్తవాలను ప్రసారం చేయరనుకోవడం వారి అవివేకమన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బిఆర్ఎస్ నేతల ప్రధాన పాత్ర ఉందనే అక్కస్సుతోనే ఇలా దాడులు చేయడం జరిగిందని తెలిపారు. నిజాలను నిర్భయంగా ప్రజలకు తెలిసేలా నిరంతరం కృషి చేస్తున్న మహా న్యూస్ ఛానల్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో పాత్రికేయులు, మీడియా సంస్థలపై దాడులు జరగకుండా కఠిన చట్టాలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహా న్యూస్ రిపోర్టర్ నర్సి, సిపిఎం నాయకుడు ఆలేటి కిరణ్, టీఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకుడు చాందవత్ రమేష్, పాత్రికేయులు దేవీ రెడ్డి, ప్రసాద్, ఐత్తుల రాధాకృష్ణ, షాలిమార్ శ్రీనివాస్, రామారావు, శోభన్, వీర మోహన్, ఎల్ శ్రీనివాస్, కొల్లపాటి కిరణ్, కల్లేపల్లి రవి, విజ్ఞాన్, రవి, సురేష్, చారి, మహేష్, రాంబాబు, రమేష్, రాజు, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



# అధికారుల నిర్లక్ష్యంతో ఉపకారవేతనాలకు దూరమవుతున్న మైనారిటీ విద్యార్థులు

## –మైనారిటీ జిల్లా అధ్యక్షుడు ఎండీ యాకూబ్ పాషా



**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 29, ప్రజా జ్యోతి**

అధికారుల నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రంలో ఉన్నతవిద్యను అభ్యసిస్తున్న మైనారిటీ విద్యార్థులు ఉపకారవేతనాలకు దూరమవుతున్నారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎండీ యాకూబ్ పాషా అన్నారు, ఆదివారం పాల్వంచన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపకారవేతనాలు పొందేందుకు దరఖాస్తు చేసుకోవడానికి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు 1.50 లక్షలు పట్టణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులకు 2 లక్షల ఆదాయ పరిమితి గతంలో ఉండేదని, 2022 లో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం ఎస్సీ, ఎస్టీ మాదిరిగా గ్రామీణ ప్రాంతాల్లోని మైనారిటీ విద్యార్థులకు కూడా పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకునేందుకు ఆదాయ పరిమితిని 2 లక్షలు పెంచుతూ ఉత్తర్వులు జారీ చెయ్యడం జరిగిందని, అయినప్పటికీ ఈ–పాస్ పోర్టర్ లో విద్యార్థులు ఉపకారవేతనాలకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకునేటప్పుడు 1.50 లక్షల ఆదాయ పరిమితి ఉన్న వారికి ఆన్లైన్ స్వీకరించడంలేదని అన్నారు. అధికారులు వెంటనే స్పందించి జరిగిన పొరపాటును సరిదిద్దుకొని 1.50 లక్షలు ఉన్న ఆదాయ పరిమితిని అర్హులుగా ప్రకటిస్తూ వెంటనే ఈ–పాస్ పోర్టల్ లో మార్పులు చేసి గడువు తేదీని 10 రోజులు పొడిగించాలని కోరారు.

# ద్విచక్రవాహనంతో రెండు హెల్మెట్ తప్పనిసరి



**పాల్వంచ (టౌన్),జూన్ 29, ప్రజాజ్యోతి..**

కేంద్ర మోటరు వాహనాల నిబందన 2025 కి రెండు ముఖ్య సవరణలు ప్రతి పాదిస్తూ ముసాయిదా విడుదల చేసింది. ఈ నిబంధనలు అమల్లోకి వచ్చిన మూడోనెల నుంచి ద్విచక్ర వాహన తయారీ సంస్థలు వాహన కొనుగోలుదారులకు తప్పనిసరిగా హెల్మెట్లు సరఫరా చేయాల్సి ఉంటుంది 2026 జనవరి 1 నుంచి తయారయే అన్ని ద్విచక్ర వాహనాలకు యాంటి లాక్ బ్రేకింగ్ సిస్టము అమర్చాలని ప్రతిపాది%శీ%చింది. ఈ సవరణ లపై అభ్య%శీ%తరాలు, సూచనలు సలహాలు ఈవ్వాలని తిలిపింది

# నేడు జరిగే సిపిఐ 13వ మహాసభలను జయప్రదం చేయండి




**టేకులపల్లి,జూన్ 29,ప్రజాజ్యోతి:** మండలంలో సిపిఐ మండల కార్యదర్శి గుగులోత్ రామ్ చందర్ ఇంటి వద్ద 13వ మహాసభ సోమవారం ఉదయం10 గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహాసభకు సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఎస్ కె షాబీర్ పాషా, ఇల్లందు నియోజకవర్గ కార్యదర్శి కామ్రేడ్ కే. సారయ్య ,జిల్లా నాయకులు దేవరకొండ శంకర్ హాజరు కానున్నారు. కావున సకాలంలో మండల కార్యవర్గ సభ్యులు,కౌన్సిల్ సభ్యులు, శాఖ నూతన కార్యదర్శులు, కార్మికులు ప్రజా సంఘాల నాయకులు మహిళ రైతులు విద్యార్థి యువజన గిరిజన సమాఖ్య అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని మహాసభను విజయవంతం చేయాలని రామ్ చందర్ కోరారు.

# కళాకారులకు చేయూత నివ్వడం సామాజిక బాధ్యత



రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



అనంతరం కొత్వాల శ్రీనివాసరావుకు, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు రాజు గౌడ్ కు సన్మానం

కళాకారులను ప్రోత్సహిస్తూ వారికి చేయూతనివ్వడం సామాజిక బాధ్యత అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాకాల పాటి కృష్ణయ్య కళాపీఠం ఆధ్వర్యంలో ఈ నెల 28 నుండి 30 వరకు తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. స్థానిక కేటీపీఎస్ సీతారామ కళ్యాణ మండపంలోలి రెండవ రోజు ఆదివారం కార్యక్రమాల్లో కొత్వాల ముఖ్య అతిథిగా పాల్గొని హాజరైన కళాకారులకు ప్రశంసా పత్రాలు, షీల్డ్ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ కళల పట్ల రోజురోజుకు ఆదరణ కరువు అవుతున్న ప్రస్తుత తరుణంలో కళలను ప్రోత్సహించే విధంగా నాటకోత్సవాలు నిర్వహిస్తున్న నిర్వాహకులు అభినందనీయులన్నారు. కళాకారుల సమస్యల పరిష్కారం పట్ల తాను ఎప్పుడు సిద్ధంగా ఉంటానని కొత్వాలఅన్నారు.

సాంస్కృతిక ఉత్సవాల సందర్భంగా కొత్వాల తో పాటు బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్ లను నిర్వాహకులు శాలువా షీల్డ్ లతో సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సంగీతం, జానపద, శాస్త్రీయ ప్రదర్శన కోలాటాలు, అందరినీ ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పాకాల పాటి రోశయ్య చౌదరి, వై వెంకటేశ్వర్లు, కాపర్తి వెంకటాచారి, కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, దండోరా శ్రీను, ఎల్లా గౌడ్, డిష్ నాగేశ్వరరావు, జొన్నాడ కృష్ణ, మస్నా శ్రీనివాస్, షేక్ బాషా, బాలస్వామి, మోహన్ కృష్ణ, సత్య శ్రీ, పిట్టల కృష్ణ, షేక్ ఖాసిం, హరినాథ్, ధర్మరాజుల శంకర్రావు, జొన్నాడ వీరాచారి, గడ్డం సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచలో రూ 5 లక్షలు 50 వేలు విలువ చేసే గంజాయి పట్టివేత

**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 29, ప్రజా జ్యోతి**

ధనార్జనే ధ్యేయంగా గుట్టుచప్పుడుగా నిషేధిత గంజాయిని తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను ఆదివారం పాల్వంచ పోలీసులు పోలీ పట్టుకున్నారు, ఇందుకు సంబంధించిన వివరాలను పాల్వంచ సీఐ సతీష్, ఎస్ఐ సుమన్ లు పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నిందితులను హాజరు పరిచి వివరాలను వెల్లడించారు, పాల్వంచ పట్టణంలోని బీసీ ఎం రోడ్ లో గల రెజీనా స్కూల్ వద్ద ఎస్ఐ సుమన్ తన సిబ్బందితో వాహనాలను తనిఖీ చేస్తుండగా భద్రాచలం నుండి కొత్తగూడెం వైపు వెళ్తున్న రెనాల్ట్ డస్టర్ కారును నిలిపి తనిఖీ చేశారు, దీంతో కారులో ఆరుగురు వ్యక్తులు ఉండగా ముగ్గురు పరారైపోగా మరో ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులో తీసుకొని విచారించారు, కారులో11:100 కేజీల గంజాయి ఉండడంతో గంజాయిని తరలిస్తున్న చింతకాని మండలం నాగులవంచ గ్రామానికి చెందిన కందిమల్ల శ్రీహరి , ఖమ్మం జిల్లా బోనకల్లు మండలం ముష్టికుంట్ల గ్రామానికి చెందిన ఎస్కే జావీద్, చింతకాని మండలం నాగులవంచ గ్రామానికి చెందిన జొన్నలగడ్డ రాకేష్ రెడ్డి లను అదుపులోకి తీసుకొని గంజాయిని వారి వద్ద ఉన్న రెండు సెల్ ఫోన్ లను



రెనాల్ట్ డస్టర్ కారును స్వాధీనం చేసుకొని కోర్టుకు హాజరపరచినట్లు సీఐ వివరించారు, పట్టుబడిన గంజాయి విలువ ఐదు లక్షల 50 వేల వరకు ఉంటుందని తెలిపారు

# విద్య, వైద్యాన్ని ఉచితంగా అందివ్వాలి

## – టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.రాజు

భద్రాచలం టౌన్, జూన్ 29(ప్రజాజ్యోతి):

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు విద్య, వైద్యాన్ని ఉచితంగా అందించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు బుటారి రాజు డిమాండ్ చేశారు. స్థానిక టీపీటీఎఫ్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు జి.హరిలాల్ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో బుటారి రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.... ప్రజలు తమ సంపాదనలో సుమారు 70శాతం పైబడి విద్య, వైద్యానికి ఖర్చు చేస్తున్నారని, అందువలన ఆర్థికంగా ఎదగలేక, పేదలు మరింత పేదలుగా మారుతున్నారని, తమ ఆదాయ వనరులను బట్టి ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలను ఎంచుకుంటున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను ప్రభుత్వ అధీనంలో అందరికీ సమానమైన నాణ్యమైన శాస్త్రీయ విద్యను అందించాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు కార్పొరేట్ విద్యా వ్యవస్థలను నియంత్రించకుండా, నిర్మూలించకుండా విద్యారంగాన్ని బాగు చేస్తామని పాలకులు తెలపడం ప్రజలను వహించడమే అవుతుందని అన్నారు. ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగిందని, అందుకు అనుగుణ్యంగా ఉపాధ్యాయుల నియామకాలు, సౌకర్యాల కల్పన ప్రభుత్వాలు అందించాలని కోరారు. ఈ సంవత్సరం ఫిబ్రవరి 15న నియమింపబడిన డీఎస్సీ 2008 ఉపాధ్యాయుల జీతముల చెల్లింపులపై సంబంధిత అధికారులు శ్రద్ధ పెట్టాలని కోరారు. అధికారంలోకి రావడానికి ప్రస్తుత పాలకులు ఉద్యోగులకు తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా అన్ని పెండింగ్ బిల్లులను, నాలుగు డిఏలను తక్షణం చెల్లించాలని, నూతన వేతన స్కేళ్ళు అమలు చేయాలని, సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను పునరుద్ధరించాలని, నగదు రహిత చికిత్సలు ఉద్యోగులకు అందించాలని, జీవో 317 అమలు వలన నష్టపోయిన ఉద్యోగులకు న్యాయం చేయాలని, విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయించాలని, మూతబడిన 6 వేల పాఠశాలలను తెరిపించాలని, ప్రతి గ్రామానికి ఒక ప్రాథమిక పాఠశాలను నెలకొల్పాలని డిమాండ్ చేశారు. సమ్మె చేసిన సమగ్ర శిక్ష, ఉద్యోగుల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో పనిచేసిన సిఆర్టి ల సమస్యలపై ప్రభుత్వం ఇచ్చిన హామీలను అనుసరించి ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జి.హరిలాల్, రాష్ట్ర మాజీ కార్యదర్శి ఎం.రామాచారి జిల్లా కమిటీ సభ్యులు జె.రాంబాబు, టి.సత్తిబాబు, జి.గంగరాజు లు పాల్గొన్నారు.



# ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేయకుండా బ్యాంకు చుట్టూ తిప్పేస్తున్నారు

## ఇబ్బంది పెడుతున్న టీ జీ బీ మేనేజర్

## బాధితురాలు నాగమణి ఆవేదన

**టేకులపల్లి,జూన్ 29, ప్రజాజ్యోతి:**
భర్త మృతి చెందిన బాధలో ఉన్న మహిళను బొమ్మనపల్లిలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ ఇన్సూరెన్స్ డబ్బులు ఇవ్వకుండా తిప్పుతూ ఇబ్బంది పెడుతున్నాడని పెద్దగోని నాగమణి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆమె ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ తన భర్త రవి ఈ ఏడాది ఏప్రిల్ 11న అనారోగ్యంతో మృతి చెందినట్టు తెలిపారు. భర్తకు రెండు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ రావలసి ఉందని, దానికి కావాల్సిన డాకుమెంట్లు తేవాలని బ్యాంకు మేనేజర్, ఫీల్డ్ అధికారి చెప్పారని వివరించారు. అలాగే డ్వాక్రా లోన్ ఉందని, అది పూర్తిగా చెల్లిస్తేనే ఇన్సూరెన్స్ డబ్బులు ఇస్తామని మేనేజర్ చెప్పాడని చెప్పారు. డబ్బులు వచ్చిన తర్వాత చెల్లిస్తానని ఆమె చెప్పినా, డబ్బుల నుంచే లోన్ ను తీసుకుంటామన్న మాటతో మేనేజర్ ఒత్తిడి చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ పరిస్థితిలో మేనేజర్ చెప్పిన ప్రకారం, 03-05-2025 న తనకు వచ్చే డబ్బుల నుంచి డ్వాక్రా అప్పు రూ. 50,000 కట్ చేసుకోవాలని అంగీకరించిన లేఖను ఇచ్చినట్టు చెప్పారు. అలాగే మేనేజర్ అడిగిన డాకుమెంట్లన్నీ కలర్ జిరాక్స్ సహా ఇచ్చినప్పటికీ, చెక్ చేశానని చెప్పి వాటిని తీసుకోకుండా తిరిగి ఇచ్చేశాడన్నారు. తాను ఇవ్వమన్నప్పుడు ఇవ్వు అని చెప్పి పంపించాడని, రెండు మూడు రోజులు అయినా పిలవకపోవడంతో ఆమె బ్యాంకుకు వెళ్లి అడిగినప్పుడు రేపు రా అంటూ తప్పించుకుంటున్నారని వాపోయారు.



03-05-2025 నుంచి ఇలా తిప్పుతూ ఇదేమిటి అని ప్రశ్నించగానే మేనేజర్ అనవసరంగా గొంతెత్తి మాట్లాడాడని చెప్పింది. అవకాశం ఉన్నా ఇన్సూరెన్స్ డబ్బులు ఇవ్వకుండా కావాలనే ఆలస్యం చేస్తున్నట్టు అనిపిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారం పై ఉన్నతాధికారులు స్పందించి, సమగ్రంగా విచారించి న్యాయం చేయాలంటూ పెద్దగోని నాగమణి కోరారు.

# డిమాండ్ ను బట్టి వ్యాపారం చేసి లాభాలతో జీవనోపాధి పెంపొందించుకోవాలి





## -కలెక్టర్ జితేష్ వి పాటిల్

**భద్రాచలం, జూన్ 29,ప్రజాజ్యోతి :**
నిరుద్యోగ గిరిజన యువతులు ప్రపంచంతో పోటీపడి డిమాండ్ ను బట్టి వ్యాపారం చేసి లాభాలు సాధించి జీవనోపాధి పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఆదివారం భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలోని వైటీసీలో గిరిజన యువతులు కుట్టుశిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా ఐటీడీఏ పీవో రాహుల్, శిక్షణ కలెక్టర్ సౌరభ శర్మతో కలిసి యువతులకు వ్యాపారంలో మెళకువలు, సలహాలు, సూచనలు అందించారు. గ్రామాల్లో మహిళల డిమాండ్ను బట్టి బట్టలు డిజైనింగ్ చేయాలని, మహిళలందరూ ఐకమత్యంగా ఉండి ముక్కోటి, శ్రీరామనవమి పండుగల సమయంలో తయారుచేసిన డిజైన్లను అమ్ముకునేలా వెసులుబాటు కల్పిస్తామని, కుట్టుశిక్షణ నేర్చుకున్న యువతులను హైదరాబాద్ పంపి బొంబాయి, పూనె రాష్ట్రాల నుంచి వచ్చిన ఫ్యాషన్ డిజైనర్లతో మమేకం చేసి కొత్త కొత్త డిజైన్లు తయారుచేసేలా శిక్షణ ఇప్పించి శిల్పారామంలో ప్రత్యేకంగా తయారుచేసిన బట్టల డిజైన్లు అమ్ముకునేలా అవకాశం కల్పిస్తామన్నారు. ఉత్సాహవంతులైన మహిళలు గ్రామంలో అంగన్వాడీ సెంటర్, ప్రభుత్వ పాఠశాలల పక్కన కుట్టుమిషన్లకు సంబంధించి వర్క్షెడ్, ఈజీఎస్ ద్వారా కట్టించుకుని ఇటు పిల్లల ఆలనపాలన, మీ బట్టలు కుట్టుకునే వ్యాపారం చేసుకోవచ్చన్నారు. కుట్టుశిక్షణ తీసుకున్న మూడు క్లస్టర్లకు కలిపి ఎంబ్రాయిడరీకి సంబంధించి పెద్ద మిషన్ ఇప్పించడానికి కృషిచేస్తానని, మహిళలు ఎంబ్రాయిడరింగ్ శిక్షణ తీసుకోవాలన్నారు. అనంతరం పీఎంఆర్సీ కార్యాలయాన్ని సందర్శించి కార్యాలయంలో గిరిజనులకు సంబంధించి అన్ని రకాల సంక్షేమ పథకాల పెయింటింగ్ డిజైనింగ్ వేయించాలని, గిరిజనులకు పంపిణీ చేసే సంక్షేమ పథకాలు, పోడు భూములకు సంబంధించి జాబితా, నిరుద్యోగ యువతకు శిక్షణ ఇప్పించే జాబితాను రూపొందించి ప్రదర్శించాలన్నారు. గిరిజన విద్యార్థులకు ఆశ్రమ పాఠశాలల్లో విద్యుత్, శానిటేషన్, టాయిలెట్స్, బాత్రూమ్స్, డ్రైనేజీ సైమస్యలు లేకుండా పనులు చేయించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అనంతరం శ్రీరామ జాయింట్ లియాబిలిటీ మిల్లెట్ బిస్కెట్ యూనిట్ను సంప్రదించి ఇక్కడ తయారుచేసిన మిల్లెట్ బిస్కెట్ ఘనత జాతీయస్థాయి వరకు వెళ్లి జిల్లా, ఐటీడీఏ భద్రాచలం పేరును భారత ప్రధాని మోడీ ప్రస్తావించి ప్రశంసలు కురిపించడం ఆనందంగా ఉందని మహిళలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ అంశాన్ని ప్రధాని మన్కీ బాత్లో ప్రస్తావించినందుకు పీవో చాంబర్లో ఐటీడీఏ పీవో రాహుల్, ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మలకు కలెక్టర్ బిస్కెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో ఏవో సున్నం రాంబాబు, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ హరీష్, - ఏసీఎంవో రమేష్, టీఏ శ్రీనివాస్, మేనేజర్ ఆదినారాయణ, ఆరి నర్సింహారావు, జేడీఎం హరికృష్ణ, మిల్లెట్ బిస్కెట్ తయారీ మహిళలు వెంకటలక్ష్మి, లలిత, మంగవేణి, సమ్మక్కలు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా దిమ్మెలు నిర్మాణం చెయ్యాలి

టేకులపల్లి,జూన్29, ప్రజాజ్యోతి: ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని జూలై 7న ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్చార్జి ములకలపల్లి రవి మాదిగ అన్నారు. ఆదివారం టేకులపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ సంఘాల మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడాతు ప్రతి మండలంలోనూ ఎమ్మార్పీఎస్ దిమ్మెలు నిర్మించాలన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనకై పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అలుపెరుగని పోరాటం చేసి ఫలితాలు సాధించుకున్నామని అన్నారు. ఈ ఫలితాన్ని గ్రామస్థాయి వం-కు మన జాతి బిడ్డలకు 100 ఏళ్ల భవిష్యత్తు ఉండే విధంగా పోరాట ప్రస్థానం జరిగిందని అదే క్రమంలో ఈ సమాజంలో ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాల అణగారిన కులాల హక్కులకై పోరాటం చేసి అనేక ఫలితాలు ఎమ్మార్పీఎస్ సాధించామని అన్నారు. అన్ని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి కమిటీలు పునర్నిర్మాణ కమిటీ ఏర్పాటు చేసి జూలై 7, తారీఖున 31వ ఎంఆర్పిఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరపాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు జనక ఇస్తారు,మెంతేనప్రభకర్ మాదిగ సత్యం, చిన్న తదితరులు పాల్గొన్నారు.



# ఛలో పూసుగూడెం బీఆర్ఎస్ నిరసనను జయప్రదం చేయండి

**బూర్గంపహాడ్, జూన్ 29 (ప్రజా జ్యోతి):**
బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పిలుపుమేరకు సోమవారం ములకలపల్లి మండలం పూసుగూడెం సీతారామ పంపుహౌస్ వద్ద 11 గంటలకు తలపెట్టిన బీఆర్ఎస్ నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు నీళు పక్క జిల్లాలకు తరలించడాన్ని నిరసిస్తూ సీఎం రేవంత్రెడ్డి చిత్రపటానికి పిండ ప్రధానం చేసే కార్యక్రమానికి మండలం నుంచి నాయకులు, అనుబంధ సంఘాల బాధ్యులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

# మిల్లెట్ బిస్కెట్ల తయారీపై భద్రాద్రి మహిళలకు ప్రధాని ప్రశంస



**భద్రాచలం, జూన్ 29(ప్రజాజ్యోతి )**
భద్రాచలం ఐటీడీఏ తరఫున శ్రీరామ జాయింట్ లియాబిలిటీ మిల్లెట్ బిస్కెట్ యూనిట్ పేరుతో మహిళలు వెంకటలక్ష్మి, లలిత, మంగవేణి, సమ్మక్కలు మిల్లెట్ బిస్కెట్లు తయారుచేసి విక్రయిస్తున్నారు. అయితే మిల్లెట్ బిస్కెట్లు తయారుచేస్తున్న వీరి ప్రతిభను భారత ప్రధాని నరేంద్రమోడీ మన్కీ బాత్ లో ప్రత్యేకంగా అభినందించి ప్రశంసించారు. భద్రాచలంలో మహిళలు తయారుచేసే మిల్లెట్ బిస్కెట్లు హైదరాబాద్ పాటు లండన్ కు కూడా ఎగుమతి అవుతున్నాయని ఇది చాలా గొప్ప విషయమన్నారు. స్వయం ఉపాధిగా మిల్లెట్ బిస్కెట్లు తయారుచేసే మహిళలే మూడు నెలల కాలంలో 40వేల శానిటరీ నాప్ కిన్ తయారుచేసి విక్రయించారని మెచ్చుకున్నారు. సాములు, జొన్న, రాగి, కొర్ర మిల్లెట్ బిస్కెట్లను తయారుచేస్తున్నారని, ఈ విషయాన్ని ప్రధాని మోదీ స్వయంగా మన్కీ బాత్లో వెల్లడించడం పట్ల వాటిని తయారుచేస్తున్న ఆదివాసీ మహిళలతో పాటు జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్, శిక్షణ కలెక్టర్ సౌరభ్ శర్మ, ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ లను వఅభినందించారు.

# నేడు ఐటీడీఏలో గిరిజన దర్బార్

**భద్రాచలం, జూన్ 29,ప్రజాజ్యోతి :**
భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం గిరిజన దర్బార్ నిర్వహిస్తున్నట్లు భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ఆదివారం తెలిపారు. ఈ గిరిజన దర్బార్ ఉదయం 10. 30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో జరుగుతుందని, అన్నిశాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని తెలిపారు. గిరిజనులు వారి సమస్యలకు సంబంధించి అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదులు అందించాలని తెలిపారు.

## కన్నులపండువగా రామయ్యకు నిత్యకల్యాణం

భద్రాచలం కల్చరల్ , జూన్ 29,ప్రజాజ్యోతి :
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఆదివారం అంతరాలయంలో మూలవరులకు 108 స్వర్ణ పుష్పాలతో అర్చన అర్చకులు జరిపారు. అంతరాలయంలోని ధృవమూర్తులకు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. ఈ అభిషేకంలో పాల్గొన్న భక్తులు మురిసిపోయారు. అర్చకులు తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం, నిత్యపూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను ప్రాకార మండపానికి తీసుకువచ్చి శాస్త్రోక్తంగా నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

